ఈనాడు
తూర్పుగోదావరి
బుధవారం 27 జూన్ 2018 .. 16 పేజీలు

# నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) వ్యవస్థాపకుడు, పూర్వపు డైరెక్టర్ కె.లక్ష్మీనారాయణ మంగళవారం కాకినాడ జేఎన్టీయూను సందర్శించారు. యూనివర్సిటీ కళాశాలలోని సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీమెన్స్ సహకారంతో నెలకొల్పిన శిక్షణ కేంద్రంలో ఇస్తున్న కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమలకు కావాల్సిన సాంకేతిక నైపుణ్యతను అందిపుచ్చుకోవాలన్నారు. ఇక్కడ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి పరిశోధనల ద్వారా వాటి పరిష్కార మార్గాలను అన్వేషించి విశ్వవిద్యాలయాల ప్రగతిని ఇనుమడింపచేయాలని విద్యార్థులకు సూచించారు. వర్సిటీ ఇంచార్జి ఉపకులపతి ఆచార్య ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో వర్సిటీ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందన్నారు.